



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక 86 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం 03 జనవరి 2026






**ప్రాజెక్టుకు ఏడీబీ రూ.4 వేల కోట్ల రుణం..**

**గోదావరి జలాల తరలింపు**

**గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ.**

**ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంబా**

**పూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహం ఏర్పాటుకు ప్రణాళిక**

# మూసీకి మహర్దశ..

## రూపురేఖలు మార్చే బృహత్ ప్రణాళిక ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో అత్యంత కీలకమైన మూసీ నది పునరుజ్జీవనంపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. మార్చి 31వ తేదీలోగా ప్రాజెక్టు అంచనాలు పూర్తి చేసి, టెండర్లు పిలవడం ద్వారా అభివృద్ధి పనులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై జోక్యం చేసుకున్న సీఎం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ప్రభుత్వ విస్తృత లక్ష్యాలను, ప్రణాళికలను సభ్యులకు వివరించారు. ఈ బృహత్ ప్రాజెక్టు కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించిందని, కేంద్రం నుంచి కూడా అవసరమైన అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా గోదావరి నుంచి 20 టీఎంసీల నీటిని తరలించి, అందులో 15 టీఎంసీలను నగర తాగునీటి అవసరాలకు, మిగిలిన 5 టీఎంసీలతో మూసీలో నిరంతరం శుద్ధమైన నీరు ప్రవహించేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టులో భాగంగా గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పొడవున ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు సీఎం చెప్పారు. దీంతో పాటు, బాపూ ఘాట్ వద్ద మూసా-ఈసా నదుల సంగమ ప్రదేశంలో 'ఎ' ఆకారంలో 'గాంధీ సరోవర్' అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా వెల్లడించారు. మూసీ నది కాలుష్యం వల్ల పరివాహక ప్రాంతాల్లో పర్యావరణం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల వ్యర్థాలు, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఒకప్పుడు నిజాం హయాంలో మూసీ తీరంలో గొప్ప అభివృద్ధి జరిగిందని, 1908 వరదల తర్వాత ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు మూసీకి పూర్వవైభవం తీసుకువస్తామని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా మంచిరేవుల వద్ద పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, మూసీ తీరంలో గురుద్వారా, మసీదు, చర్చి వంటివి నిర్మించి మతసామరస్యాన్ని చాటుతామని చెప్పారు. ప్రస్తుతం కన్సల్టెన్సీల ద్వారా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తున్నామని, అది పూర్తయిన వెంటనే శాసనసభలో సభ్యుల ముందు ఉంచి, వారి సలహాలు తీసుకుని ముందుకు వెళ్తామని సీఎం హామీ ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన నివాసాలు కల్పిస్తామని, హైదరాబాద్‌ను పర్యావరణ హిత నగరంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు...

### -ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

**ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు**

**హాల్ టిక్కెట్లు ముందే వాట్సాప్ చేస్తే తప్పులు సరిదిద్దే అవకాశముంటుందని వెల్లడి**

**హాల్ టిక్కెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని తల్లిదండ్రులకు సూచన**

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యార్థులకు సంబంధించి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల హాల్ టిక్కెట్లను వారి తల్లిదండ్రులకు వాట్సాప్ ద్వారా పంపనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. హాల్ టిక్కెట్లను వాట్సాప్ చేయడం ద్వారా వాటిలో ఏవైనా పొరపాట్లు ఉంటే పరీక్షలకు ముందే గుర్తించే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, పరీక్షలకు 2 నెలల ముందే తల్లిదండ్రులకు హాల్ టిక్కెట్లను వాట్సాప్ చేయనున్నట్లు వెల్లడించారు. చాలా మంది తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్లు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాల్ టిక్కెట్‌లో ముద్రించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఏమైనా తప్పులుంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కు తెలియజేయాలని ఇంటర్ బోర్డు సూచించింది. అలాగే హాల్ టిక్కెట్ నెంబర్, పరీక్ష కేంద్రం చిరునామా, ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది.




## ఇది ముమ్మాటికీ కుట్రే...

### -సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడిన హరీశ్ రావు

నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కుమ్మక్కై తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. బనకచర్ల ముప్పును ముందుగా పసిగట్టింది బీఆర్ఎస్ పార్టీయేనని, తాము 'ముల్లుకర్ర'తో కాదు 'బల్లెం'తో పొడిస్తే తప్ప ఈ ప్రభుత్వం నిద్రలేవలేదని ఆయన ధ్వజమెత్తారు. అనేక ప్రెస్ మీట్లు పెట్టి హెచ్చరించినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. తమ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఏపీ, తెలంగాణతో సమావేశం ఏర్పాటు చేసిందని హరీశ్ రావు తెలిపారు. "మేము వద్దని ఎంతగా వారించినా రేవంత్ రెడ్డి ఢిల్లీ సమావేశానికి వెళ్లారు. బనకచర్ల అంశం ఎజెండాలో లేదని మొదట బుకాయించారు. కానీ, మేము ఎజెండాను బయటపెట్టి వాస్తవాలను బట్టబయలు చేశాం. ఆ తర్వాత ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా బనకచర్లపై చర్చ జరిగిందని, కమిటీ వేశారని చెప్పడంతో రేవంత్ రెడ్డి అబద్ధం బట్టబయలైంది" అని హరీశ్ వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాల్లో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక వాటాను దెబ్బతీసేందుకు చంద్రబాబు కుట్ర పన్నారని ఆరోపించారు. 2025 జూలై 16న రేవంత్, చంద్రబాబు మధ్య కుదిరిన అంగీకారం ప్రకారమే నీటి వాటాల



పంపిణీకి కేంద్ర జలశక్తి శాఖ కమిటీని ఖరారు చేసిందని హరీశ్ రావు పేర్కొన్నారు. "ఈ కమిటీ ఏర్పాటులోనూ తెలంగాణకు అన్యాయం జరిగింది. ఏపీ కమిటీలో ఇద్దరు ఐఏఎస్‌లు, ఇద్దరు అనుభవజ్ఞులైన ఇంజినీర్లు ఉంటే, తెలంగాణ కమిటీలో ముగ్గురు ఐఏఎస్‌లు, ఒక్క ఇంజినీరింగ్ అధికారినే నియమించారు. మన రాష్ట్రం తరఫున నీటిపారుదల రంగంలో అనుభవం లేని అధికారిని నియమించడం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల్లో నీటి పంపకాలు పూర్తి చేయడమంటే.. నల్లమల సాగర్‌కు ఆమోదముద్ర వేయడమేనని, ఇది ఉద్దేశపూర్వకంగా ఏపీకి మేలు చేసే చర్యేనని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం 2025 డిసెంబర్ 11న టెండర్లకు చివరి తేదీ ప్రకటిస్తే, తెలంగాణ ప్రభుత్వం గడువు ముగిసిన తర్వాత డిసెంబర్ 16న సుప్రీంకోర్టుకు వెళ్లడమే రేవంత్ రెడ్డి కుట్రకు నిదర్శనమని హరీశ్ రావు అన్నారు. "టెండర్ ప్రక్రియ మొదలైన వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చి ఉంటే, ఐఐసీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు టెండర్ ఖరారయ్యేది కాదు. ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేసి ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపింది. ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి తెలంగాణకు చేసిన ద్రోహమే" అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



## కేసీఆర్ సభకు రాకపోవడం సరికాదు

### -కవిత

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన కవిత, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "సభకు కేసీఆర్ రావడం తప్పనిసరి. ఆయన రాకపోతే బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరుగుతుంది. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాలి. సభకు రాకుండా పిల్ల కాకుల గురించి మాట్లాడుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దు. ఒక కూతురిగా నా రక్తం ఉడుకుతోంది" అని కవిత చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పక్కన పెట్టిన కేసీఆర్ ను ఉరి తీయాలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ... కేసీఆర్ ను ఒకసారి ఉరి తీయాలంటే రేవంత్ రెడ్డిని 10 సార్లు ఉరితీయాలని అన్నారు. సొంత జిల్లా మహబూబ్ నగర్ కు రేవంత్ ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారని ప్రశ్నించారు. ఇదే సమయంలో హరీశ్ రావుపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే అన్నీ హరీశ్ చూసుకోవడం సరికాదని... కేసీఆర్ సభకు రావాలని వ్యాఖ్యానించారు.



# మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిసిన బిజెపి శ్రేణులు

అక్షర విజేత గజ్వేల్ :సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల బిజెపి నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావును గచ్చిబౌలిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో ఉన్న సమస్యల గురించి బిజెపి నాయకులు ఎంపీ రఘునందన్ రావుకు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో శివార్ వెంకటాపూర్ నుండి పాములపర్తి గ్రామం వరకు రోడ్డు పక్కన వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వాటి కనెక్షన్ తీసివేయడంతో బాటసారులకు, ద్విచక్ర వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందంటూ తమ సమస్యను ఎంపీ రఘునందన్ రావుకు విన్నపించారు. గత, ప్రస్తుత ప్రభుత్వం ఏదైనా ప్రజల పన్నుల ద్వారానే ఈ లైట్లను సమకూర్చడం జరిగింది కాబట్టి వీటిని పున ప్రారంభించవలసినదిగా రఘునందన్ రావు ను కోరారు. వెంటనే మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమగ్రంగా చర్చ నిర్వహించారు. ఈ సమస్య పరిష్కరించాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. దీనికి సానుకూలంగా స్పందించిన పై స్థాయి విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా శివార్ వెంకటాపూర్ గ్రామం నుండి పాములపర్తి గ్రామం వరకు ఉన్న లైట్లు వెలిగించే సదుపాయం కల్పించే దిశగా చర్యలు చేపడతామని, గ్రామాలలో రహదారి వెంబడి ఉన్న వీధిలైట్లను కూడా సరిచేస్తామంటూ మర్కూక్ వాసులకు హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేసినందుకు ఎంపీ రఘునందన్ రావుకు మర్కూక్ బిజెపి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కూక్ మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ రెడ్డి, రాజు, కుంట సత్యం, వార్డు మెంబర్లు కనకయ్య, శేఖర్, పాలే మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప ఇరుముడి మహా పడిపూజ మహోత్సవం.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధాన అయ్యప్ప స్వాముల ఇరుముడి మహా పడిపూజ మహోత్సవం ఈదులకంటి గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో కన్నులపండుగగా నిర్వహించారు. ఈ మహా ఇరుముడి మహా పడిపూజ కార్యక్రమానికి సుమారు 1500 మంది అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణను ఉప్పరిగూడ మాజీ సర్పంచ్, బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అయ్యప్ప మాలదారులు మండలకాలం పాటు ఏంతో నిష్ఠ నియమాలతో, భక్తి శ్రద్ధాలను పాటిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం, ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి, నల్ల రమేష్ గౌడ్, భీమ అర్జున్, బూడిద చిన్న రాంరెడ్డి, వివేక్, శ్రవణ్, దొండ రమణ రెడ్డి, దొండ విష్ణువర్ధన్ రెడ్డి, గంగనామోని సత్యనారాయణ, అర్జున్, రావుల ప్రవీణ్, బాలం పవన్, మొలుగు శ్రీనివాస్, మొలుగు రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తులకు -ప్రభుత్వ రాజముద్ర:

## -ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ ఎ.షహబుద్దీన్

ఆత్మకూరు:-
తమ సొంత భూముల పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫోటో వద్దన్న రైతుల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల తహసిల్దార్- జి.రత్న రాధిక ఆధ్వర్యంలో కృష్ణాపురం గ్రామం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగల్ విండో చైర్మన్ ఎ.షహబుద్దీన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ ప్రభుత్వం రాజముద్రతో ఉన్న పాస్ పుస్తకాలపై తన ఫోటో ముద్రించి పంపిణీ చేయడం సిగ్గుచేటని, అందుకే ఈ ప్రజాస్వామ్యంలో ప్రజలు గత ఎన్నికల్లో అతన్ని ప్రతిపక్ష హోదా లేకుండా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ టిడిపి అధ్యక్షులు రవీంద్రబాబు, వేణుగోపాల్, డిప్యూటీ తహసిల్దార్ ఆంజనేయులు, మండల సర్వేయర్ రాజశేఖర్, టిడిపి నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, కలీముల్లా, నజీర్ అహ్మద్, శివారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నబి, నారాయణరెడ్డి, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన నవాబుపేట గ్రామ యువకులు

అక్షర విజేత:చిగురుమామిడిచిగురుమామిడి మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన దూలం పృద్వీదర్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోయిని వంశీకృష్ణ, టి.ఆర్.ఎం.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి,ఎడెల్లి బాబ, మేకల సురేష్ బోయిని చేతన్,బండారి రాహుల్ ,బోయిని భాను లు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మండలంలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రోడ్డు ప్రమాదలపై, మత్తు పదార్థాల వల్లే వచ్చే నష్టాలపై మండల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

### తహసిల్దార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి మండల తహసిల్దార్ సరిత ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, ఎర్రవల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు చింతకాయల స్వామి పాల్గొన్నారు.

### డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన నూతన పాలకవర్గం సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్





అక్షర విజేత గజ్వేల్సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శుక్రవారం రోజు నూతన పాలకవర్గం సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలోని డ్రైనేజీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను తీర్చడం కోసం పాలకవర్గం ఎల్లవేళలా ముందుండి పనులు చేస్తుందని,ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామ సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్,డేగల ప్రభాకర్,చిన్నబోయిన మల్లేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# హర్కాయి గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం.



అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోనీ హర్కాయి గ్రామంలో గ్రామ యువత, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ను కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి మెస్రం జంగుబాపు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆదివాసీ యువత క్రీడలతో పాటు విద్యకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే ఆదివాసీ గ్రామాలు ఎదుర్కొంటున్న ఏ సమస్యైనా తాను ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని గ్రామ యువతకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హర్కాయి సర్పంచ్ గెడం సావిత్రబాయి అశోక్, ధరంపూరి సర్పంచ్ అర్క యాదవ్, ఉపసర్పంచ్ సోంపాల్, మాజీ ఎంపీటీసీ నిస్తే కైలాస్ సింగ్, కోసం శేఖర్, మల్లెపూల విజయ్, అంగ నారాయణతో పాటు గ్రామ పెద్దలు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందులు గొర్రెలు, మేకల కాపర్ల సద్వినియోగం చేసుకోవాలి

## -.కప్పపహాడ్ సర్పంచ్ బింగి గీత రాములయ్య.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో గొర్రెలు, మేకల కాపర్లకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు పశువైద్యులు ఆనంద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కప్పపహాడ్ సర్పంచ్ బింగి గీత రాములయ్య, ఉప సర్పంచ్ పల్లపు రమేష్ పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న పశుసంరక్షణ పథకాలను గొర్రెలు, మేకల కాపర్లు సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల వల్ల కలిగే వ్యాధులను నివారించేందుకు ఈ మందులు ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు, క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వాడడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, తద్వారా కాపర్లకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీష్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉడతల జలంధర్ గౌడ్, బిజెపి బూత్ అధ్యక్షులు చిట్టే ఎల్లయ్య, వార్డ్ మెంబర్లు జంగిలి శంకర్, అరిగే అలివేలు శ్రీశైలం, పల్లపు విజయ శేఖర్, గొర్ల కాపరుల సంఘం చైర్మన్ వార్డ్ సభ్యులు దొడ్డి అంజయ్య, కురుమ సంఘం అధ్యక్షులు నీట్టు నరసింహ, గొర్ల కాపరుల సంఘం వైస్ చైర్మన్ నీట్టు శ్రీకాంత్ (శెటూ), ఉపాధ్యక్షులు నిట్టు శ్రీకాంత్, యాలాల మల్లారెడ్డి, గుడాల జంగయ్య, బింగి యాదయ్య, నిట్టుకుమార్, కాగు సతీష్, యాదగిరి, నిట్టు లింగం గ్రామ కారోబార్ దేవదాస్, గ్రామ రైతులు గొర్ల కాపరుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డేడ్రా గ్రామపంచాయతీకి శాశ్వతంగా సెక్రటరీ నియామకాన్ని కోరిన గ్రామ ప్రజలు





.అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని డేడ్రా గ్రామపంచాయతీలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ విజయ, ఉప సర్పంచ్ కుమ్రా సరస్వతితో పాటు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పి. శ్రీనివాస్ కె, పటేల్ లింగు, యూత్ సభ్యులు ఆకాష్, గజానంద్, అశోక్లు మండల స్థాయి అధికారులను కలిసి గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో ప్రస్తుతం ఇన్చార్జ్ సెక్రటరీ మాత్రమే కొనసాగుతుండటంతో పరిపాలనా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ఆన్లైన్ సేవలు, సర్టిఫికెట్ల జారీ, పన్నుల వసూలు వంటి కీలక పనులు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. పర్మినెంట్ సెక్రటరీ లేకపోవడం వల్ల ప్రజలకు సకాలంలో సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కావున గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే డేడ్రా గ్రామపంచాయతీకి పర్మినెంట్ గ్రామపంచాయతీ సెక్రటరీని నియమించాలని ఎంపీడీఓను గ్రామ ప్రజలు, గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్లను సన్మానించడంతో పాటు ఎంపీడీఓ, ఎమ్మార్వో, డీటీ, ఆర్ఐ అధికారులను కూడా సర్పంచ్, ఉప సర్పంచ్లు సన్మానం చేశారు.

# అధ్వాన్నంగా మారిన చింతపల్లి గూడ పార్క్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-అధికారుల నిర్లక్ష్యంతో చింతపల్లిగూడ పార్క్ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఉక్కుల అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. శంషాబాద్ జోనల్, ఆదిబట్ల సర్కిల్, కొంగరకలాన్ డివిజన్ పరిధిలోని చింతపల్లిగూడ పార్క్ను ఆయన శుక్రవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామానికి సమీపంలో ఉన్న ఈ పార్క్ ప్రజలకు సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో పాటు, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా మరమ్మతులు, నిర్వహణ పనులు చేయకపోవడంతో పార్క్ దయనీయ స్థితికి చేరిందని తెలిపారు. వెంటనే సంబంధిత శాఖలు స్పందించి పార్క్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పార్క్ పరిస్థితిపై స్థానికులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్, నాయకులు శేరి రమేష్, ఉడుతల రవి గౌడ్, జోగు మహేందర్తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు



# 9వ తేదీ వరకు జరిగే రెవిన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకుని రాజమద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకోండి...

**- రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్.**

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె న్యూస్ ప్రతినిధి.. 02.01.26.రాష్ట్ర.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిశానిర్దేశంలో మరో ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఏపీ రెవెన్యూ శాఖ శ్రీకారం చుట్టింది. అని రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్ అన్నారు.. శుక్రవారం వేమూరు నియోజకవర్గం, కొల్లూరు మండలం, దోనెపూడి గ్రామంలో స్థానిక శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, ఎంపీ కృష్ణప్రసాద్ , బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, సీసీఎల్ఏ.జయలక్ష్మి తో కలిసి ప్రభుత్వ రాజముద్రతో ముద్రించబడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలోమంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. గతంలో జగన్ ఫోటోతో జారీ చేసిన పాసుపుస్తకాల్లోని తప్పిదాలను సవరించి, ప్రభుత్వ రాజముద్రతోపాటు క్యూఆర్ కోడ్స్‌తో



రూపొందించిన కొత్త పాసు పుస్తకాలను రైతులకు, భూయజమానులకు అందజేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ శాఖ రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వే నిర్వహించింది. జగన్ బొమ్మ స్థానంలో ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్‌లతో కూడిన 21.86 లక్షల పాస్ పుస్తకాలను వెబ్ ల్యాండ్‌లోని వివరాలతో సహా ముద్రించడం జరిగింది. నేటి నుంచి జనవరి 9 వరకు రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న గ్రామ సభలలో స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో



రైతులకు, భూయజమానులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజల పాలిట మరణ శాసనంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నుంచి విముక్తి కలగించి, నేడు జగన్ బొమ్మ స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను అందజేసిన సీఎం చంద్రబాబు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

# కూటమి ప్రభుత్వ పాలనలో కుప్పకూలిన ఆరోగ్య వ్యవస్థ ..

## .- పింఛన్ దారులకు తీరని అన్యాయం.

– పాతపట్నం జనవరి 02రాష్ట్రంలో కొత్త పింఛన్ల కోసం వేచి చూస్తున్న లక్షలాది మంది నిరుపేదలకు ఈ నూతన సంవత్సరం కూడా నిరాశే మిగిలిందని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో గడప గడపకూ అందిన సంక్షేమం, నేడు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు.కొత్త పింఛన్లు వస్తాయని ఆశగా ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులపై టీడీపీ కూటమి ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరిస్తోంది. నూతన సంవత్సర కానుకగా కొత్త పింఛన్లు అందుతాయని భావించిన పేద ప్రజల ఆశలపై ఈ ప్రభుత్వం నీళ్లు చల్లింది.దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో బలోపేతం చేసిన 104, 108 అంబులెన్స్ వ్యవస్థలను ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోంది. అంబులెన్స్‌ల నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో డీజిల్ లేక వాహనాలు షెడ్లకే పరిమితమయ్యాయి. టైర్లు మార్చకపోవడం, ఇంజిన్ సమస్యలు ఉన్నా పట్టించుకోకపోవడం వల్ల రోగులను తరలించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో అంబులెన్స్‌లు నేడు రోడ్ల పక్కన మూలపడి ఉన్నాయి.104, 108 సేవలను ప్రైవేట్ కాంట్రాక్టర్ల చేతుల్లో పెట్టడం వల్ల అవి పేదలకు అందని సంజీవనిగా మారాయి. నెలల తరబడి సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడం అత్యంత విచారకరం. గతంలో ఫోన్ చేసిన నిమిషాల్లోనే వచ్చే అంబులెన్స్, ఇప్పుడు కాల్ సెంటర్ల నిర్వహణ లోపం వల్ల ఆపదలో ఉన్న వారికి సకాలంలో అందడం లేదు. దీనివల్ల ముఖ్యంగా




గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిన ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, తక్షణమే అంబులెన్స్ వ్యవస్థను పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న పింఛన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు

# ఆక్రమణకు గురవుతున్న రహదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు...

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు.**

రేపల్లె . 02.01.26 పట్నంలోని ప్రధాన రహదారులు ఆక్రములకు గురవుతున్నాయి దీంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో చెత్త వ్యాపారులు రోడ్లను ఆక్రమించడంతో రాకపోకలు కొనసాగించలేని పరిస్థితి నెలకొందని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు రింగ్రోడ్డు సమీపంలో ఉన్న రహదారిని చెత్త వ్యాపారులు ఇనుము ప్లాస్టిక్ వ్యర్థాల బస్తాలతో మూసివేశారు రోడ్డుపైనే పాత ఇనుము ముక్కలుగా చేసి రహదారికి అడ్డంగా పడవేయడంతో ఆ రోడ్డు వెంట వెళ్లాలంటే వాహనదారులకు టైర్లు పంచరావడం రహదారి మూసుకుపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు రెడ్డి గారి రైస్ మిల్లు సమీపంలో రహదారి పక్కనే మార్జిన్లో కోత మిషన్ ఉండటంతో దుంగలు.రోడ్డు ప్రక్కనే పడవేయడంతో రాత్రి సమయంలో ఆ రోడ్డులో వెళ్ళే లారీలు ట్రాక్టర్లు ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బందులు




పడుతున్నారు ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్క రహదారిలో ప్లాస్టిక్ వ్యర్థాల బస్తాలు వేసి కోత మిషన్ వ్యర్థాలను రోడ్డుపైనే వేస్తున్నారని పలుమార్లు మున్సిపల్ అధికారులకు పారిశుద్ధ్య మేస్త్రీలకు చెప్పినప్పటికీ పట్టించుకోవటం లేదని ఆ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వ్యాపారులు దగ్గర నగదు తీసుకొని వారు రహదారికి అడ్డంగా వేసినా. మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు దృష్టి సారించి రహదారి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాకపోకలు సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# విద్యార్థినులకు అవసరమైన దుప్పట్లు, పరుపులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొయ్యలగూడెం జనవరి 2: మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలికల సంక్షేమ హాస్టల్‌లో వాసవి గ్రూప్ మరియు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ కొల్లూరి సత్యనారాయణ గారి సహకారంతో విద్యార్థినులకు అవసరమైన దుప్పట్లు, పరుపులు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూబాలికల విద్యను ప్రోత్సహించడం ద్వారానే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద, వెనుకబడిన వర్గాల బాలికలకు హాస్టళ్లలో సౌకర్యవంతమైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుపై పూర్తి దృష్టి పెట్టేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు తోడు సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని అన్నారు. వాసవి గ్రూప్ కొల్లూరి సత్యనారాయణ విద్యార్థినుల భవిష్యత్తుపై ఉన్న చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా బాలికల విద్య, ఆరోగ్యం, సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల్లో తాను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుతూ మంచి ఉన్నత స్థానాలను సాధించి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం బాలికల రక్షణ, విద్య, సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, కోన కుమార్ బాబు, తహసిల్దార్ నాగరాజు, వాసవి దీపావళి ఫ్రెండ్స్ టీం సభ్యులు నల్లజర్ల అనిల్ కుమార్, కొనకళ్ళ ఉదయ్ కుమార్, ఉప్పల మోహన్ సాయి, బొమ్మ వినయ్, అద్దేపల్లి కేశవ, గుడిమెట్ల సుబ్రమణ్యం, మట్టే శ్రీను, ఉప్పల మణి, బొమ్మ సాయి, నల్లజర్ల సునీల్, గుడిమెట్ల రాంబాబు, గుడిమెట్ల నరసింహారావు, బొమ్మ వంశీ, బొమ్మ ఫణి, అద్దేపల్లి మణి తేజ, వెత్స రాజా, కొల్లూరి శివ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






# కూటమి ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి పెద్ద పేట...

**- ముఖ్యమంత్రి సహాయ నిధి పేదవర్గాలకు ఒక వరం లాంటిది**

**.. రాష్ట్ర రెవిన్యూ మంత్రి సత్య ప్రసాద్..**

రేపల్లె.. 02.01.26..సీఎం చంద్రబాబు నాయుడు మానవీయ పాలనలో ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలను అందజేస్తోంది. ఈ మేరకు రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 66 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ. 71,06,035 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అనగాని సత్యప్రసాద్ పంపిణీ చేశారు.. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# పలు అభివృద్ధి పనులకు మంత్రి సత్య ప్రసాద్ శంకుస్థాపన

రేపల్లె . నిజాంపట్నం.. 02.01.26 రేపల్లె నియోజవర్గం పరిధిలోని నిజాంపట్నం మండలం బొర్రా వారి పాలెం గ్రామంలో 40 లక్షల రూపాయలు జిరాంజీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డుకు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాదులు శంకుస్థాపన చేశారు. ఇదేవిధంగా 13 లక్షల రూపాయలు నిధులతో జలజీవన్ మిషన్ కింద మంజూరైన మంచినీటి పథకానికి 12 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు . కూటమి ప్రభుత్వం ద్వారా నే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని గత పాలకులు గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మంత్రి సత్య ప్రసాద్ విమర్శించారు. సందర్భంగా మంత్రికి గ్రామస్తులు పూలు చల్లుతూ అపూర్వ స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్.. ఆర్డీవో రామలక్ష్మి తాసిల్దార్ శ్రీనివాసరావు.. ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి.. జడ్పిటిసి నర్రా సుబ్బయ్య నాగమణి గ్రామ సర్పంచ్ కేసన నాగ ముత్యాలమ్మ ఎంపీటీసీ బుడారంకమ్మ.. గ్రామ మాజీ సర్పంచ్ కేసన్న సోమయ్య.. తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము ఎల్లయ్య.. అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ.. పలువురు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..



# బిఎస్ఎన్ఎల్ వారి ఎఫ్ ఆర్ సి వన్ ఫ్రీడమ్ ప్లాన్ వినియోగదారు లు సద్వినియోగం చేసుకోవాలి.

**- తెనాలి డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్స్ శ్రీనివాసరావు.**

. రేపల్లె.. .02.01.26నూతన సంవత్సర 2026 సందర్భముగా, భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) జనవరి 01 నుండి జనవరి 31, 2026 వరకు ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ సి.. 1.. ఫ్రీడమ్ ప్లాన్.. మళ్లీ ప్రారంభించబడింది. కేవలం రూ.1తో 30 రోజుల వ్యాలిడిటీ కలిగిన ఈ ప్లాన్‌లో అపరిమిత కాలింగ్, రోజుకు 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజీలు మరియు ఉచిత సిమ్ కార్డు అందించబడుతుంది. ఈ ఆఫర్ ఎం.యన్.పి. వినియోగదారులకు కూడా వర్తిస్తుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెనాలి డివిజనల్ ఇంజనీర్, ఆపరేషన్స్, బి.యస్ .యన్ .యల్ , ఆకవరపు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. సిమ్ కార్డు కావలసిన వారు తమ దగ్గరలోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

# నేడు గంగాంబికా సమేతస్వామి శ్రీ ఆనందీశ్వర స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం..

రేపల్లె . 02.01.26.బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగాంబికా సమేత శ్రీ ఆనందీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల మూడో తేదీ శనివారం పౌర్ణమి ఆరుద్రోత్సవం అనగా శివ ముక్కోటి సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున మూడు గంటల నుండి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము 10001 కేజీలతో అన్నాభిషేకము నిర్వహించబడును తదనంతరము స్వామివారికి ద్వాదశ ప్రదక్షణములు ఉత్తర ద్వార దర్శనము జరుగును తీర్థ ప్రసాద వితరణ జరుగుతుంది. ఉదయం 11 గంటల నుండి అన్నాభిషేకం చేసిన అన్నం సమారాధనగా ప్రసాద వితరణ చేయబడును అని దేవస్థానం శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్యనారాయణ అర్చక స్వామి శాశ్వత కమిటీ సభ్యులు తెలియజేశారు



## రైతుల అండగా కూటమి ప్రభుత్వం దేవనబండ గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు....ఆర్డీఓ భరత్ నాయక్...

.పత్తికొండ పత్తికొండ:పత్తికొండ మండలం దేవనబండ గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజముద్ర, క్యూఆర్ కోడ్ తో కొత్త పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం అందజేసింది.వెబ్ ల్యాండ్ లోని వివరాల ప్రకారమే ఎటువంటి తప్పులు లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ జరుగుతుందని ఉన్నారు. అయితే అధికారులు పాస్ బుక్ ఇచ్చేటప్పుడు రైతుల వేలిముద్రను తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు.గత ప్రభుత్వ హయాంలో 8.వేల గ్రామాల్లోని భూముల రీసర్వే ప్రక్రియ చేపట్టారన్నారు. అనంతరం క్యూఆర్ కోడ్ తోపాటు పాస్ పుస్తకాలపై వైయస్ జగన్ బొమ్మతో భూహక్కు పత్రాలనిచ్చారని చరిత్ర లో ఏ ముఖ్యమంత్రి ఇలా చేయలేదు అని ఒక పిచ్చి తుగ్లక్ పాలన గుర్తు వచ్చేలా చేశారు అని అన్నారు. ఆ విషయం రైతులను ఎంతో ఆందోళనకు గురి చేసిందన్నారు. ఇప్పుడు రాజముద్ర, క్యూఆర్ కోడ్ తో మాత్రమే పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని ప్రకటించారు.2026వ సంవత్సరం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పీఎం నరేంద్ర మోడీ,సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, చూపిన మార్గంలో తాము ముందుకు సాగుతామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలని ఏపీని



పున: నిర్మించుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో భరత్ నాయక్, సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, రైతులు. పాస్ పుస్తకాలు అందజేసిన వారిలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పూర్తి భరోసా కల్పిస్తున్న రాజముద్ర పాసుపుస్తకాలు -ఎమ్మెల్యే ఎంజీఆర్...

పాతపట్నం జనవరి 02పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం ఏ ఎస్ కవిటి గ్రామంలో గ్రామ సభ మరియు రీ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి జనవరి 9 వరకు రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. గతంలో జగన్ ఫోటోతో ఉన్న పుస్తకాల్లోని తప్పులను సవరించి, ఇప్పుడు కేవలం ప్రభుత్వ రాజముద్ర మరియు క్యూఆర్ కోడ్ (ఉ= జశీఎవ) లతో అత్యంత పారదర్శకంగా వీటిని రూపొందించారని చెప్పారు.రీ-సర్వే పూర్తయిన 6,688 గ్రామాల్లోని 21.80 లక్షల మంది రైతులకు, స్థానిక గ్రామ సభల ద్వారా రెవెన్యూ సిబ్బంది వీటిని అందజేయనున్నారని తెలిపారు.వెబ్ ల్యాండ్ వివరాలతో కూడిన ఈ కొత్త పాసు పుస్తకాలు రైతులకు పూర్తి భరోసా కల్పించనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, రైతులు, మండల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# గాలి జనార్ధన్ రెడ్డి పై కేసు నమోదు

## గాలి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యే భరత్ వర్గాల మధ్య ఘర్షణ 10 మంది మీద కేసు నమోదు....

2బళ్లారి:గాలి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యే భరత్ వర్గాల మధ్య ఘర్షణగాలితో పాటు 10.మందిపై కేసు నమోదు.తనపై కాల్పులు జరిపిన బుల్లెట్ ను మీడియాకు చూపించిన గాలికర్ణాటకలోని బళ్లారిలో బ్యానర్లు కట్టే విషయంలో ఎమ్మెల్యే గాలి జనార్ధనరెడ్డి వర్గానికి, కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డి వర్గానికి మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో ఒకరు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో గాలి జనార్దన్ రెడ్డి, ఆయన సోదరుడు సోమశేఖర్ రెడ్డి, ఆయన సన్నిహితుడు, మాజీ మంత్రి శ్రీరాములు సహా పది మందిపై బ్రూస్ పేట పోలీసులు కేసు నమోదు చేశారు. భరత్ రెడ్డి అనుచరుడు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసులు నమోదయ్యాయి. రాళ్లు, కొడవళ్లు, కర్రలు, సోడా బాటిల్స్ తో తమపై దాడి చేశారని భరత్ వర్గం ఆరోపించింది. మరోవైపు, ఈ ఘటనలో ఒక వర్గంపై మరో వర్గం దాడికి పాల్పడింది. ఇద్దరి గన్ మెన్లు గాల్లోకి కాల్పులు జరిపారు. ఒక గన్ మెన్ నుంచి తుపాకీని లాక్కున్న సతీశ్ రెడ్డి గాలి జనార్దన్ రెడ్డిపై కాల్పులకు దిగారు. అయితే, జనార్దన్ రెడ్డి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఇదే సమయంలో ఇరు వర్గాలు కాల్పులకు దిగాయి. ఈ క్రమంలో భరత్ రెడ్డి వర్గానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ మృతి చెందాడు. ఈ ఘటనలో సతీశ్ రెడ్డికి బుల్లెట్ గాయమయింది. దీంతో, ఆయనను చికిత్స నిమిత్తం బెంగళూరుకు తరలించారు. ప్రస్తుతం బళ్లారిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారీగా పోలీసులు మోహరించారు. ఈ ఘటనపై గాలి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... తనపై కాల్పులు జరిపిన బుల్లెట్ ను



మీడియాకు చూపించారు. వాల్మీకి విగ్రహం ఏర్పాటు పేరుతో భరత్ రెడ్డి అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. వారికి భయపడే ప్రసక్తే లేదని అన్నారు

## ఎమ్మెల్యేబీవీ జయ నాగేశ్వర్.రెడ్డి.చేతుల మీదుగాఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఎమ్మిగనూరు జనవరి 2 ం ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్లు మరియు బ్యాంక్ సిబ్బంది సమక్షంలో బ్యాంకుకు సంబంధించిన నూతన ''క్యాలెండర్''నుఎమ్మిగనూరు శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి తమ చేతుల



మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ, సహకార బ్యాంకులు ప్రజలకు మరింత చేరువగా పనిచేయాలని, సభ్యులకు మెరుగైన సేవలు అందించడంలో ఎమ్మిగనూరు టౌన్ బ్యాంక్ ముందుండటం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్,జజుూ, డైరెక్టర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంబి మహేష్, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ ఖ. మిన్నప్ప, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## రేపల్లెలోని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ నందు నూతనంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రారంభం....

**- ఉచితంగా కంటి పరీక్షలు ఆపరేషన్లు..**

**డాక్టర్ కిషోర్ బాబు.**

రేపల్లె 02.01.26.ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ప్రారంభించి మూడు సంవత్సరాలవుతుంది. కొద్దిరోజుల క్రితం డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ యొక్క అప్రూవల్ వచ్చింది. ఈ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ రిబ్బన్ కట్ చేసి డాక్టర్ ఎన్టీఆర్.వైద్య సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసంతశీ వీరరాఘవయ్య డాక్టర్ మేక కోటేశ్వరావు , డాక్టర్ సుబ్బారావు , కె పిచ్చయ్య , డాక్టర్ వేములపల్లి రాజగోపాల్ మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు యార్లగడ్డ రామారావు , సయ్యద్ కరీముల్లా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతశీ వీర రాఘవయ్య మాట్లాడుతూ ఇక్కడ నెలకి 80 సర్జరీ జరుగుతాయి, అదేవిధంగా రోజు 50 నుంచి 60 ఓపి చూస్తున్నారు. ఈ ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్నో ఆపరేషన్ చేయాలి. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కాగిత కిషోర్ బాబు మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు కంటికి సంబంధించిన ఆపరేషన్లు చేయించుకోవాలి చెప్పారు. ఈ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు గుంటూరు విజయవాడ వరకే పరిమితమైనవి ఈ సేవలు మన దగ్గరలో ఉన్న గ్రామాలందరికీ చేరువు కావాలని మీ అందరి కోసం ఈ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు తీసుకురావడం



జరిగింది. కావున ఈ అవకాశాన్ని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ద్వారా అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నారు. ఆపరేషన్ చేయించుకోవాలనుకున్నవాళ్లు ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డు మరియు బ్యాంక్ డీటెయిల్స్ జిరాక్స్ తీసుకుని రావాల్సిందిగా డాక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు

## నూతన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు

- జనవరి 02కౌతాళం ఎంపీడీఓ ఆఫీసులో శుక్రవారం రోజు ఇంచార్జ్ ఎంపీడీవో గోపాల్ కి మరియు ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ యోగేశ్వర్ రెడ్డికి టిడిపి మండల నాయకులు నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి సమస్యలు మరియు అభివృద్ధి పనుల గురించి విచారించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్ఎల్సీ చైర్మన్ టిప్పు సుల్తాన్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు, కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్. రాజానంద్ మరియు తెలుగు యువత నాయకులు సుల్తాన్ సుభాన్, గొట్టయ్య, రేవన్న, దుర్గ దాస్, గురు మరియు తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి ఫూలే ఆశయాల సాధనకు పునరంకితమౌదాం

## - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

రేపల్లె.. . 02.01.26 సంఘసంస్కర్త-తొలి మహిళా ఉపాధ్యాయిని-రచయిత్రి- అణగారినవర్గాల ముఖ్యంగా స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి చేసిన "చదువుల తల్లి"సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా,ఆమె ఆశయాల సాధనకు పునరంకిత మౌదామంటూ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు"బీసీ బంధు" కేసన శంకరరావు అన్నారు. వారి స్వగ్రామం బొర్రావారిపాలెం లో జరిగిన సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలలో పలువురు బీసీ నాయకులతో కలిసి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆ మేరకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ,1831 జనవరి 3 వ తేదీన సావిత్రిబాయి జన్మించారని- తన 12వ ఏటనే మహాత్మా జ్యోతిబా ఫూలేను వివాహమాడారన్నారు. ఆదర్శ భావాలు గల తన భర్త ఫూలే అడుగుజాడల్లో నడుస్తూ,వారి వద్దనే ఓనమాలు దిద్ది-ఆపై ఉపాధ్యాయ శిక్షణ పొంది, 1848 జనవరి 1వ తేదీన ఈ దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించి, అందులో తొలి ఉపాధ్యాయినిగా బోధించారన్నారు. తమ జీవితకాలంలో మహిళలు- అణగారిన వర్గాల విద్యావ్యాప్తికి 52 పాఠశాలలను నెలకొల్పి,విద్య ద్వారానే పేదలు-బడుగుల అభివృద్ధి సాధ్యమని చాటి చెప్పారన్నారు. ఆనాటి ఆదిపత్య- మనువాద సమాజంలో ఆమె ఎన్నో అవమానాలను ఎదిరించి- అ సమానతలను అధిగమించి,స్త్రీ విద్యకు-అట్టడుగు వర్గాల విముక్తికి కృషి చేశారన్నారు. 1873 లో తన భర్త జ్యోతిబాతో కలిసి"సత్యశోధక్ సమాజ్"ను స్థాపించి,అవిద్య- అంటరానితనం- మూఢనమ్మకాలు- అందవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త ఆమె అన్నారు. బాల్య వివాహాలు- సతీసహగమనానికి వ్యతిరేకంగా ఆమె పోరాడిందన్నారు. వితంతువులకు శిరోమండనం చేయబోమనే ప్రతిజ్ఞతో ఆనాటి క్షురకులచే 1860 లోనే ఆమె సమ్మె చేయించిందన్నారు. ఆదిపత్య- పెత్తందారీ వర్గాల దాడులు-అవమానాలతో పాటు, కుటుంబ సభ్యుల గృహ బహిష్కరణకు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో సామాజిక సేవను వారు కొనసాగించారన్నారు. పుట్టుక-చావు-వివాహాలు- గృహప్రవేశాలు వంటి శుభాశుభ కార్యక్రమాలను పురోహితులతో కాకుండా,తమ సంస్థ సభ్యుల చేతనే చేయించిందన్నారు. తమ ఇంటి పెరటిలోని బావిలో నీళ్లు తోడుకొని-గాబులోని నీళ్లతో స్నానం చేసే అవకాశం దళితులకు కల్పించి,అంటరానితనానికి వ్యతిరేకంగా-సమానత్వాన్ని చాటి చెప్పిందన్నారు. 1896 లో దేశంలో తీవ్ర దుర్భిక్షం వచ్చినప్పుడు స్వయంగా తాను జోలె పట్టి విరాళాలు సేకరించి, 2000 మంది అనాధ పిల్లలను అక్కున చేర్చుకొని- వారి పోషణ బాధ్యతను స్వీకరించిందన్నారు. అనాధ- వితంతు శరణాలయాల ఏర్పాటుతోపాటు, ఒక బ్రాహ్మణ వితంతుకు పుట్టిన బాలుడు "యశ్వంత్"ను దత్తత తీసుకొని ఒక డాక్టరుగా తీర్చిదిద్ది,అతనిచే కూడా సామాజిక వైద్య సేవలు అందింపజేసిన వీరవనిత సావిత్రిబాయి ఫూలే అన్నారు. 1890 నవంబర్ 28న తన భర్త జ్యోతిబా మరణించగా వారి చితికి తానే నిప్పంటించి అంత్యక్రియలు నిర్వహించి మరో ఆధునిక సంప్రదాయానికి ఆమె శ్రీకారం చుట్టారన్నారు.1897 లో పూణేలో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు రోగుల్ని భుజాలపై ఎత్తుకెళ్లి ఆసుపత్రుల్లో వైద్యం చేయించిన మానవతా మూర్తి ఆమె అన్నారు. కానీ అదే ప్లేగు వ్యాధి సోకి 1897 మార్చి 10న ఆ మాతృమూర్తి మరణించడంతో అణగారిన వర్గాల ప్రజలందరూ శోక సంద్రంలో మునిగిపోయారన్నారు. అట్టి మహనీయురాలి జీవిత ఆశయాల సాధనకు నేటితరం పునరంకితం కావాలని శంకరరావు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమములో పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు



# రైతన్నకు రాజముద్ర భరోసా సతివాడలో పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రభుత్వ హయాంలో 22ఏ, నోషనల్ ఖాతాల పేరుతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటన్నింటినీ సరిదిద్ది, రీ-సర్వేలో జరిగిన పొరపాట్లను సవరించి రైతులకు వారి భూములపై సర్వహక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం సతివాడ గ్రామపంచాయతీలో శనివారం ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సతివాడ పంచాయతీ పరిధిలో మొత్తం 599 పాస్ పుస్తకాలను సిద్ధం చేయగా, అందులో చిన్నచిన్న పొరపాట్లు లేని 316 పుస్తకాలను రైతులకు నేడు అందజేస్తున్నామని తెలిపారు. మిగిలిన పుస్తకాలను కూడా క్షుణంగా పరిశీలించి, తప్పులుంటే వెంటనే సవరించి రైతులకు అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైతులకు వారి భూమిపై పూర్తి హక్కు పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందని, ఈ రాజముద్ర పుస్తకాలతో రైతులకు భరోసా కలుగుతుందని పేర్కొన్నారు.రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా ఓనిగడ్డ ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని, దీనివల్ల శివారు భూములకు కూడా సకాలంలో నీరు అందుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని, రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని



తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార మండలం తహసీల్దార్ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు, సతివాడ గ్రామ సర్పంచ్, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**-విబి జీ రామ్ జీ బిల్లును రద్దు చేయాలి**

**-కార్మిక సంఘశీ నాయకులు**

ఎమ్మిగనూరు జనవరి 2 న్యూస్(గ్రామీణ ప్రాంతాల్లో వలసలనివారణకు కేంద్ర రాష్ట్రాల బాధ్యత వహించాలని కోరుతూ రాష్ట్ర సదస్సును జయప్రదం చేద్దాం: ఏపీ వ్యవసాయ కార్మిక సంఘంగ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించి, గ్రామీణ రైతులకు వలస కూలీలకు ముద్ద బువ్వ పెట్టే జాత్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కట్టని యధావిధిగాకొనసాగించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నబి రసూల్ తెలిపారు.అనంతరం ఎమ్మిగనూరు పట్టణ సిపిఐ కార్యాలయంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం(బికేఎంయు) ముఖ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లిఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నబి రసూల్ మాట్లాడుతూ బిజెపిప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తూ కార్మికులు వలస కూలీలు రైతంగా వ్యతిరేక విధానాల అవలంబిస్తుందని వారు తెలిపారు. ప్రధానంగా యూపీఏ ప్రభుత్వం లో కమ్యూనిస్టుల మద్దతుతో దేశాన్ని పాలిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో వలసలు రైతులకు పని లేకపోవడంతో తినడానికి తిండి కి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అప్పటి మన్మోహన్ సింగ్ గారి ప్రధానమంత్రి నేతృత్వంలో అనంతపూర్ జిల్లాలోని సర్పాలగ్రామంలో మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి వంద రోజులు పని కల్పించడం జరిగిందని వారు గుర్తు చేశారు.మొన్నటి రోజు పార్లమెంట్ అధికారం మంద బలంతో బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కి పేరు తొలగించి, ఆర్ఎస్ఎస్ వారసులైన వారి పేరు ను వి బి జి రామ్ జి తీసుకురావడం జరిగిందని వారు తెలిపారు. పైగా ఈ చట్టానికి గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇవ్వగా, వి బిజీ రాంజీ కు 60 శాతం నిధులు కేటాయిస్తూ, మిగతా 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని బిల్లును పాస్ చేయడం అంటే గ్రామీణ ప్రాంతాలలో వలసలను ప్రోత్సహించడమే అని వారు తెలిపారు.దేశ స్వాతంత్రానికి పోరాటం చేసిన సమరయోధుడు మహాత్మా గాంధీ పేరు తొలగించడం అంటే ఇంతకన్నా పెద్ద అవమానం మరొకటి లేదని వారు తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ జాబ్ కార్డులు కొత్తవి ఇవ్వాల్సిన ఉన్నప్పటికీ కొత్త కార్డు ఇవ్వకపోగా ఉన్న జాబ్ కార్డును దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 18 .63 లక్షల



మంది .7.48 లక్షల కుటుంబాలు జాబ్ కార్డులు ఎగ్గొట్టిందని వారు తెలిపారు.కాబట్టి ఇలాంటి తరుణంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునే బాధ్యత ప్రజలపై అదేవిధంగా ఉపాధి కూలీలపై ఉందని కోరుతూ ఈ నెల 10వ తేదీన కర్నూల్ నగరంలో గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారణకై చేపట్టే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సోమేశ్వర్ రెడ్డి,భాస్కర్ యాదవ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, జి రంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర, వ్యవసా కార్మిక సంఘం నాయకులు విరుపాక్షి నాయుడు, బీటీ వెంకటేశ్వర్లు, చిన్నఅనుమంతు,మల్లికార్జున గౌడ్, నరసింహులు,కాజా, ప్రసాద్.తదితరులు పాల్గొన్నారు.

## సి.బెలగల్ మండలం పలుకుదొడ్డి సంఘాల గ్రామాలలో రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాల మంజూరు కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కోడుమూరు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల మంజూరు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గారిని మండల టిడిపి నాయకులు మరియు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తుందని రీ సర్వే జరిగిన గ్రామాల్లో పట్టాదారు పుస్తకాలు రైతులకు ఇస్తారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రైతులకు జారీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాలపై పాలకుల ఫోటోలు ముద్రించి రాజకీయ స్వార్థానికి వినియోగించారని, రైతుల హక్కులను కూడా ప్రచార సాధనంగా మార్చారని కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి గారు తీవ్రంగా విమర్శించారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రైతుల భూమి హక్కులకు గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పత్రాలపై వ్యక్తుల ఫోటోలు కాకుండా, ప్రభుత్వ అధికారిక ముద్ర ఉండాలనే సదుద్దేశంతో ఈ మార్పు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా





అర్హులైన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే గారు స్వయంగా అందజేశారు. భవిష్యత్తులో రైతులకు ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా, పూర్తి స్థాయి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.పాస పుస్తకాలను తీసుకున్న రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలు తమ గ్రామానికి ఎన్నో సంవత్సరాల లేని రోడ్డును ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్డు వేశారని గ్రామ ప్రజలు మహిళలు ఎమ్మెల్యే గారికి డి.విష్ణువర్ధన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.అలాగే గ్రామంలోని సిసి రోడ్లను కాలువల సమస్యల గురించి ఎమ్మెల్యే గారికి వివరించగా అది కూడా కచ్చితంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో గారు,గ్రామ సర్పంచ్ గారు,మండల టిడిపి నాయకులు,గ్రామ పెద్దలు,ప్రభుత్వ అధికారులు,సచివాలయ సిబ్బంది, ప్రజలు, రైతులు,సంబంధిత అధికారులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కావలి టిడిపి కార్యాలయం వద్ద పండగ వాతావరణం

**- ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ.**

.కావలి, కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం పండగ వాతావరణం నెలకొంది.నూతన సంవత్సర శుభ సందర్భంగా కావలి టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ని శాలవతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా అభినందనలు తెలిపారు.కావలి నియోజకవర్గంలో ఉన్న వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేనాయకత్వాన్ని కొనియాడుతూ,భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నూతన సంవత్సరం కావలి నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీర్వాదాలతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని, ప్రతి కార్యకర్త, నాయకుడు, అధికారి సహకారంతో కావలిని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు





# టిడిపి యూనిట్ ఇన్చార్జి గంగసాని మోహన్ కు సన్మానం

తుగ్గలి జనవరి..2తుగ్గలి:తుగ్గలి మండలం పరిధిలోనే శభాష్ పురం గ్రామానికి చెందిన టిడిపి యూనిట్ ఇన్చార్జి గంగసాని మోహన్ ను టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ లు సన్మానించి సీల్డ్ ను అందజేశారు. క్రమశిక్షణతో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి గంగసాని మోహన్ పనిచేయడంతో గుర్తించిన టిడిపి అధిష్టానం గంగసాని మోహన్ ను సన్మానించారు. అలాగే బూత్ ఇన్చార్జి మహేష్ గౌడ్ ను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత గంగసాని మోహన్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేయడంతో గుర్తించిన టిడిపి పెద్దలు సన్మానం చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుగ్గలి నాగేంద్ర, తిమ్మయ్య చౌదరి, మనోహర్ చౌదరి తిరుపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సుందరి నాటకానికి సహకరించిన జై భీమ్ సభ్యులకు కృతజ్ఞతలు-ఎరిగేరి దళిత నాయకులు

జనవరి 02కౌతాళం మండలం కేంద్రంలో శుక్రవారం జై భీమ్ వ్యవస్థాపకులు అవతారం మరియు సర్పంచ్ పాల్ దినకర్ కి ఎరిగేరి సి.ఎస్.ఐ సంఘ పెద్దలు గజమాలతో సత్కరించారు. గత నెల డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని జ్ఞాన సుందరి నాటకాన్ని ఎరిగేరి దళిత నాయకులు ప్రదర్శించడం జరిగింది. ఆ నాటకానికి సహకరించిన జై భీమ్ వ్యవస్థాపకులు అవతారం, మరియు సర్పంచ్ పాల్ దినకర్, బాపురం జయపాల్, గారికి ఎరిగేరి సంఘ పెద్దలు మరియు దళిత నాయకులు గజమాలతో సత్కరించారు. జ్ఞాన సుందరి నాటకం విజయవంతం కావడం పట్ల గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వసంత్, సల్మాన్, నాగేంద్ర, మాజీ ఎస్ఎఫ్ఐ వీరేష్, రాజు, అయ్యప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎమ్మిగనూరు నుంచి మాలపల్లికోసిగి. రహదారిపూజ చేసిన ఎమ్మెల్యే


ఎమ్మిగనూరు జనవరి 2 న్యూస్ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో రూ.5 కోట్లతో చేపడుతున్నఎమ్మిగనూరుమాలపల్లికోసిగి రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దాదాపు 30 ఏళ్ల క్రితం ఈ రహదారిని దివంగత నేత బీవీ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పుడు వారి తనయులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డిఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ రహదారి పూర్తయితే రైతులకు పంటల రవాణా మరింత సులభమవడంతో పాటు, వ్యాపారులు, మార్కెట్ యార్డు కార్యకలాపాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.ఈ కార్యక్రమంలో ఆర్&బి శాఖ అధికారులు మునిసిపల్ కమిషనర్, కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్,పట్టణ మరియు మండల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మం చౌదరి నాయకత్వం స్ఫూర్తిదాయకం!

**-డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి**

శ్రీకాళహస్తి.తెలుగుదేశం పార్టీ చేసే ప్రజాహిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రతిపక్షాల అనైతిక చర్యలకు ఎప్పటికప్పుడు సరైన పద్ధతిలో సమాధానం చెప్పే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర



కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం చౌదరి నాయకత్వం స్ఫూర్తిదాయకమని బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్గా ప్రమాణస్వీకారం చేయబోతున్న బ్రహ్మం చౌదరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి,చిత్రపటాన్ని అందిస్తూ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.తెలుగుదేశం పార్టీ తనకు అప్పగించిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అంకితభావంతో పనిచేసే క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీ సైనికుడు బ్రహ్మం చౌదరి అని, చంద్రబాబు నాయుడు,మరియు లోకేష్ ఆలోచనా సరళికి అనుగుణంగా, చిత్తశుద్ధితో పని చేయడం బ్రహ్మం చౌదరికి ఉన్న గొప్ప లక్షణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు రాగల ఆనంద్ గౌడ్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, కృష్ణమూర్తి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న సేవ మార్గదర్శకాలు

## అన్నక్యాంటీన్ ద్వారా నిర్వహించే అన్నదానానికి విది విధానాలు రూపకల్పన

కందుకూరు
రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం2026జనవరి 1నుండి అమలులోకి వచ్చేలా దాతల సహకారంతో అన్నక్యాంటీన్ ద్వారా జరుపు అన్నదానానికి విధివిధానాలు రూపొందించింది.అన్నసేవ పేరిట దాతలు పుట్టినరోజు, పెళ్లిరోజు, గృహప్రవేశం, లేదా మరే ఇతర తీపిజ్ఞాపకాలు సందర్భంగా కానీ, పెద్దల జ్ఞాపకార్థం కానీ... లేదా వారికి ఇష్టమైన రోజు కానీ,ఒక పూట కానీ,ఒక రోజు మొత్తం కానీ,అన్నసేవ చేయవచ్చు. ఉదయం టిఫిన్ ఒకరికి 22/-,మధ్యాహ్నం భోజనం ఒకరికి 34/-,రాత్రి భోజనం ఒకరికి 34/-,చొప్పున చెల్లించి అన్న సేవ పేరిట అన్నకాంటీన్లో అన్నదానం నిర్వహించవచ్చు.ఆ పూట అన్నదాత యొక్క పేరు అన్నక్యాంటీన్లో ప్రకటించబడుతుంది. అంతేకాకుండా అన్న క్యాంటీన్



వెలుపల దాత తమ ఫ్లెక్సీని ఏర్పరచుకోవచ్చు.ఉ॥ స్వర్గీయ ఓలేటి బాలగురవయ్య గారి వర్ధంతి సందర్భంగా జనవరి 2వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం భోజనం తాలూకు అన్న సేవ చేయుచున్నవారు, కుమారుడు ఓలేటి కొండలరావు వారు చెల్లించిన మొత్తం...300మందికిగాను 34 ళ 300 ా 10,200/-కావున కందుకూరు పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలు తప్పక ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్న క్యాంటీన్ ద్వారా జరుగు అన్నసేవలో పాల్గొనిసామాన్య ప్రజానీకానికి కడుపు నింపే ఈమహత్తర ప్రభుత్వ కార్యక్రమాన్ని మీ వంతుగా దిగ్విజయం చేయవలసిందిగా కోరుచున్నామని కందుకూరు అన్న క్యాంటీన్ చైర్మన్ కొండలరావు తెలిపారు



## 10 టీవీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, :ప్రముఖ న్యూస్ ఛానల్ 10 టీవీ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 10 టీవీ యాజమాన్యం, సిబ్బంది, ప్రేక్షకులకు ఎమ్మెల్యే నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీస్తున్న 10టీవీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్. మాధవరావు, కొంగల నాగరాజు, సూర్య గౌస్, వెంకటేష్, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు పొడపాటి సుధాకర్ పాల్గొన్నారు..

## అంగన్వాడీ టీచర్లకు 353 మందికి5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

.కావలి, అంగన్వాడీ టీచర్ల సేవలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూమరో కీలక నిర్ణయం తీసుకుంది.కావలి నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లు,సూపర్వైజర్లకు శుక్రవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 5జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ×జణూ సిడిపిఓ పద్మజ,అంగన్వాడి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా సుమారు 350 మంది అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పాత ఫోన్లలో నెట్‌వర్క్ సమస్యలు, సాంకేతిక ఇబ్బందుల కారణంగా అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పూర్తిగా అధిగమించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 5జీ స్మార్ట్ ఫోన్లు అంగన్వాడీ సేవలను మరింత వేగవంతం చేస్తాయని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో



అమలవుతోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం, అంగన్వాడీ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.అంగన్వాడీ టీచర్ల గురించి ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, "గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ మహిళలు,బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్య విషయంలో అంగన్వాడీ టీచర్ల పాత్రఅనిర్వచనీయమైనది. ప్రభుత్వ పథకాలకు వారే పునాది. ఎండా వాన తేడాలేకుండా సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్ల కృషి అమూల్యమైనది" అని కొనియాడారు.5జీ స్మార్ట్ ఫోన్ల ద్వారా హాజరు నమోదు, డేటా అప్‌డేట్, ప్రభుత్వ ఆదేశాల తక్షణ అమలు, లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించడం



సులభమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇది అంగన్వాడీ టీచర్ల పనిభారాన్ని తగ్గించి, సేవల నాణ్యతను పెంచుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం అంగన్వాడీ వ్యవస్థలో నూతన ఉత్సాహాన్ని నింపిందని, తమ సేవలకు మరింత బలం చేకూరిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ×జణూ సిడిపిఓ పద్మజ,అంగన్వాడి అధికారులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

## "ఇజం టీవీ" 2026 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





కావలి,
కావలి టిడిపి కార్యాలయంలో "ఇజం టీవీ" 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఇజం టీవీ యాజమాన్యం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఇజం టీవీ" రూపొందించిన 2026 క్యాలెండర్ అత్యంత అద్భుతంగా ఉందని, రిపోర్టర్ పాదర్తి నాగరాజును ఎమ్మెల్యే అభినందించారు. ప్రతి ఒక్కరికి నూతన సంవత్సరానికి శుభారంభాన్ని అందించేలా ఉందని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ని అభినందించారు.మీడియా సమాజానికి దర్పణంలా పనిచేస్తుందని, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడంలో నిజం టీవీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. నూతన సంవత్సరం అందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో "ఇజం టీవీ" యాజమాన్యం,రిపోర్టర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఏఎంసీ చైర్మన్ శ్రీమతి పోతుగంటి ఆచీలేఖ్య ,వాసవి క్లబ్ సేవన్ లైన్స్ సభ్యులు గాధంశెట్టి వేణుగోపాల్, సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు,యేల్చురి రవి, పెసల పవన్,రాజా సుబ్బారావు, శ్రీ రంగం,టి.శ్రీను,అచ్చుత్ శ్రీకాంత్,ఐడిముక్కల శ్రీధర్,సోమిశెట్టి శెట్టి ఉమ,చక్రి,తిరివీధి ప్రసాద్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ప్రారంభోత్సవం

### కావలి ఆర్టీసీ డిపోలో పాల్గొన్న పోలీసు, రవాణాశాఖ అధికారులు మానవ తప్పిదాల వలనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు - డియస్పి శ్రీధర్

కావలి, ; మానవ తప్పిదాల వలనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందువలన వాహనం నడిపే సమయంలో దృడమైన, ప్రశాంతమైన మానసిక స్థితి కలిగి ఉండాలని, తద్వారా రహదారి ప్రమాదాలు కలుగకుండా జాగ్రత్త వహించాలని సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి శ్రీధర్ పేర్కొన్నారు.శుక్రవారం ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో గ్యారేజ్ లో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను డియస్పి పి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఆర్టీసీలో డ్రైవర్లకు తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రమాదాలు తక్కువ అని అన్నారు. ఇంటి సమస్యలు, ఇంటిలోనే వదిలి వేయాలని, బస్సు నడిపే సమయంలో డ్రైవింగ్ పైనే దృష్టి సారించాలని అన్నారు. ప్రతీ డ్రైవర్ 30 నిముషాలు ధ్యానం చేయాలని, అందువలన మానసిక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ పి మురళీధర్



మాట్లాడుతూ, బస్సు నడిపే సమయంలో తన చేతిలో మరో యాభైకి పైగా ప్రాణాలు ఉన్నాయని ఆలోచించాలని అన్నారు. ఎదుటివారి తప్పు వలన కూడా ప్రమాదం జరుగవచ్చనే అప్రమత్తత కూడా అవసరమని అన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్ సుందరరావు మాట్లాడుతూ, బస్సు నడిపే సమయంలో సెల్ ఫోన్లో మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ డి ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రమాద రహిత డ్రైవింగ్ కొరకు డ్రైవర్లకు తరచూ శిక్షణ, కౌన్సిలింగ్




ఇస్తున్నామని అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని నెల రోజుల పాటు నిర్వహించబోయే కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లక్ష్మిబాయి, అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) యం కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ ) బి మల్లికార్జున మాట్లాడారు. అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు.

## రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేత



ఆలమూరు, రైతుల యాజమాన్య హక్కులను కాలరాస్తూ గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిచేసి రైతుల హక్కులను కాపాడుతుందని జనసేన నాయకుడు తోట వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సంధిపూడిలో రెవెన్యూ సదస్సు, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ ప్రకాష్ బాబు రైతులకు నూతనంగా ప్రభుత్వం అందిస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో తోట వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## చింతలూరు అభివృద్ధికి ఎన్నారై కృషి



ఆలమూరు, : ఆలమూరు మండలం చింతలూరు గ్రామ అభివృద్ధికి ఎన్నారై సహకారంతో పలువురు కృషి చేస్తున్నారు. గ్రామంలో చెత్తాచెదారం లేకుండా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ చింతలూరు రూపుదిద్దుకునేలా ప్రయత్నిస్తున్నామని శుక్రవారం వారు తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు రూ.6వేల ఖర్చుతో 30 స్టీలు డస్ట్ బిన్ లను గ్రామంలో అన్ని వీధుల్లోనూ శాశ్వతంగా ఏర్పాటు చేశారు. గ్రామంలో వీధులన్నింటిని కార్మికులతో శుభ్రం చేయిస్తున్నారు. వీధుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వెయ్యకుండా డస్ట్ బిన్లలో వెయ్యాలని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు ప్రబలవని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వచ్ఛ చింతలూరు సాకారమవుతుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో గన్ని వెంకట్రావు, దండంగి రామారావు, పంచాయతీ సెక్రెటరీ వీరన్న చౌదరి శుక్రవారం గ్రామంలోని పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.

## రైతులకు కొత్త పాస్ బుక్ లు పంపిణీ -మండల తహసిల్దార్ వాసు

వెలిగండ్ల, : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు భూ యజమానులకు కొత్త పాస్ బుక్స్ అందజేయనున్నట్లు మండల తహసిల్దార్ వాసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని బల్లవరం గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ, రి సర్వే జరిగిన గ్రామాలలో ప్రభుత్వం రాజముద్ర క్యూఆర్ కోడ్ లతో కూడిన పాస్ పుస్తకాలను రూపొందించమన్నారు. మండలంలోని రైతులు ఈ యొక్క సదవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కేలమ్ ఇంద్రభూపాల్ రెడ్డి,మాజీ పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

**-ప్రజల్లోకి వేగంగా విస్తరిస్తున్న రాజ్యాధికార పార్టీ-**

**100 రోజుల్లోనే బలమైన పునాది-ఉమ్మడి మెదక్‌లో ప్రజల మద్దతు పెరుగుతోంది**

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్**

సిద్దిపేట)బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల్లో వేగంగా ఆదరణ పొందుతూ బడుగు, బలహీన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ జ్యోతి పండాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ స్థాపించి కేవలం 100 రోజులు పూర్తైనప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సుమారు ఆరు మంది సర్పంచులు, పలువురు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గెలుపొందడం పార్టీపై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇది ప్రజల్లో మార్పు కోరుకుంటున్న రాజకీయ చైతన్యాన్ని స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలలో, ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో అన్ని స్థానాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు ప్రకటించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే తీన్మార్ మల్లన్న లక్ష్యమని జ్యోతి పండాల్ తెలిపారు. సామాజిక వర్గాలకు



రాజ్యాధికారం సాధించాలన్న ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శాదుల్ల, యువజన విభాగం అధ్యక్షులు జలగ అశోక్, ఆకుల అనిల్, మరికంటి శ్రీనివాస్, అజిజ్ పాషా, మల్కి సంపత్ కుమార్, పరశురాం, మహిళా అధ్యక్షురాలు శ్వేత, రేణుకతో పాటు రాజు, పోచయ్య, రాములు, కిషన్, వెంకటేష్, సురేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేసిన సర్పంచ్



జోగిపేట్) ఆందోల్ నియోజకవర్గం లోని చౌటకూర్ మండలం లింగంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బ్యాగరి రాజు ఆధ్వర్యంలో మొదటి విడతలో భాగంగా మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఐకెపి ద్వారా మహిళా సంఘాల కు ప్రభుత్వం రుణాలు అందిస్తూ, మహిళలు లను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సుమలత, సి ఓ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ కు శాలువాతో సన్మానం చేసిన ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహాన్

నాగల్ గిద్ద)నాగల్ గిద్ధ మండల పరిధిలోని శేరి దామర్ గిద్ధ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహాన్ గ్రామ నూతన పాలకవర్గమైన సర్పంచ్ మల్గే రాజు, మాజీ ఎంపీటీసీ, తాజా ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్,నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో తూర్పే చంద్రకాంత్, నాసిర్ మియా కాజామియా, వైజనాథ్, జె. శ్రీకాంత్, తులేర్ ఇరన్న కు శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, లక్ష్మణ్, నర్సిములు,శేశికళ, వెంకట లక్ష్మి, శ్వేత, జేజమ్మ, సమాధాన తదితరులు పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహాన్ మాట్లాడుతూ నూతన పాలకవర్గమైన సర్పంచ్, ఉప సర్పంచ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.



## ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి కి వినతిపత్రం

**హాస్టల్ విద్యార్థులను ఫుల్ గా తాగి వచ్చి చిత్ర హింసలు పెడుతున్న వార్డెన్ ను**

**సస్పెండ్ చేయాలలిహాస్టలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి**




నారాయణఖేడ్)ఖేడ్ నియోజకవర్గంలోనీ సిర్గాపూర్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులను తాగి వచ్చి విద్యార్థులను చిత్ర హింసలు పెడుతున్న వార్డెన్ కిషన్ నాయక్ ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొశారి నరసింహులులి, మాట్లాడుతూ... నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ సిర్గాపూర్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులను ఫుల్ గా తాగి వచ్చి విద్యార్థులను అనరాని పదజాలంతో తిడుతూ,కొడుతూ చిత్ర హింసలు పెడుతున్న వార్డెన్ కిషన్ నాయక్ ను వెంటనే తొలగించాలన్నారు.విద్యార్థులను మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా పురుగుల అన్నం,నీళ్ళ చారు పోస్తున్న పరిస్థితి ఉందన్నారు.విద్యార్థులకు అసలు మెనూ అంటేనే తెలియదన్నారు.హాస్టల్లో విద్యార్థులకు తాగడానికి నీళ్లు లేక అన్నింటికి అవే నీళ్ళు ఉపయోగిస్తున్నారు.వాష్ రూమ్స్ లేక బయటకు వెళ్తున్నారు.చదువుకుందాం అనుకున్న కరెంటు లేకపోవడం అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని గతంలోనే జిల్లా అధికారి అఖిలేష్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన ఫలితం లేకపోయిందన్నారు.ఆయన వచ్చినప్పుడల్లా తాగి వచ్చి పురుగుల మందు అన్నంలో కలిపి చంపేస్తాను,బిల్డింగ్ మీద నుంచి గెంటేస్తాను అని బెదిరిస్తూ కొట్టడమేంటని మండి పడ్డారు. కాబట్టి వెంటనే అధికారులు స్పందించి హాస్టల్ విద్యార్థులను చిత్ర హింసలు పెట్టిన వార్డెన్ కిషన్ నాయక్ ను వెంటనే సస్పెండ్ చేసి, హాస్టల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యాకులు లక్ష్మణ్ మండల నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన డిఈఓ ఎస్ వెంకటేశ్వర్లు

సంగారెడ్డి) సంగారెడ్డి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మార్చి నెలలో జరగబోవు పదవ తరగతి పరీక్షలలో మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలవాలని సూచించడం జరిగింది అదేవిధంగా ఉపాధ్యాయులు అందరూ కష్టపడి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుర్రి చంద్రశేఖర్ జిల్లా గౌరవ అధ్యక్షులు వడిత్య లక్ష్మణ్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బిట్టు వసంత్ కుమార్, గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్, కోశాధికారి ధర్మ, హత్నూర ప్రధాన కార్యదర్శి జైపాల్, మునిపల్లి మండల కార్యదర్శి రవీందర్,ఎ డి శంకర్,డి సి ఈ బి సెక్రటరీ లింబాజీ ప్రశాంత్ రాజు సి అర్ పి తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరణ



వట్టి పల్లి)పి ఆర్ టి యు టి ఎస్ వట్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 2026 సంవత్సరపు క్యాలెండర్, మండల విద్యాధికారి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు దిగంబర్, మండల ప్రధాన కార్యదర్శి టీ. నర్సింలు, జిల్లా అసోసియేట్ స్టీవెన్, శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధేశ్వర్, రాష్ట్ర అసోసియేట్ మురళీధర్, మండల బాధ్యులు శివ నాగయ్య సంగ్రామ్,వెంకట్ రెడ్డి, మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్.డి.ఓం ప్రకాష్ ను శాలువాతో సన్మానం చేసిన సర్పంచ్ జగన్నాథ్



నాగల్ గిద్ద) ప్రముఖ సామాజిక సేవకర్త, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి ఓం ప్రకాష్ కు శాలువాతో సన్మానం చేసిన నాగలిగిద్ద మండలం గూడూర్ నూతన సర్పంచ్ జగన్నాథ్ న్యాయవాది..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఎస్సైని ఘనంగా సన్మానించిన కొల్లూర్ పంచాయతీ పాలకవర్గం

ఝరాసంగం)సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం స్థానిక ఎస్సై కాంత్రి కుమార్ పాటిల్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలదండతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై కాంత్రి కుమార్ పాటిల్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఏ అవసరమున్న నేరుగా తమతో సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందు పాటిల్, కొల్లూరు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్,ఫీల్డ్ అసిస్టెంట్ చింతలగట్టు సుబాకాకర్, వార్డు సభ్యులు చింతలగట్టు ప్రకాష్, వడ్ల సాయినాథ్,మాజీ వార్డు సభ్యులు ఎం విష్ణు,నాయకులు ఎర్రోల కిష్టన్న,అక్కమ్మోల సంగన్న,సి హెచ్ సంగమేష్, దప్పూర్ హరి,మంగలి కిష్టన్న,ధార గోరక్నాథ్,మాలగారి రమేష్ తధితరులు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ మోతి మాత అమ్మవారి దర్శనం చేసుకున్న మొగుడంపల్లి మండల్ మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల విజయ మోహన్ రెడ్డి



మొగుడం పల్లి)మొగుడంపల్లి మండలంలోని ఉప్పరపల్లి తండాలో శ్రీ శ్రీ మోతి మాత అమ్మవారి దర్శనం చేసుకున్న మొగుడంపల్లి మండల్ మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల విజయ మోహన్ రెడ్డి శుక్రవారం ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. వారితోపాటు మాజీ సర్పంచ్ ఉమేష్ లాల్ రాథోడ్ మాజీ ఉప సర్పంచ్ కే రూప్ సింగ్ రాథోడ్ ధర్మ నాయక్ మాజీ ఉప సర్పంచ్ శంకర్ చౌహాన్ రవీందర్ రాథోడ్ కిషన్ చందర్ స్వామి జగన్ ప్రవీణ్ సుబష్ జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి, జనవరి 2:)తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జట్ల. భాస్కర్ మాట్లాడుతూ..పద్మశాలి ఉద్యోగుల ఐక్యత, సంక్షేమం, వృత్తి అభివృద్ధికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు చింత. బలరాం, ప్రధాన కార్యదర్శి కోట. వరప్రతాప్, ఉపాధ్యక్షులు ఆడెపు ఆంజనేయులు, గోల యాదగిరి, సంయుక్త కార్యదర్శులు బిజ్జల అరుంధతి, గోంట్యాల వెంకటేశం, గంజి జానకిరామ్, కార్యనిర్వాహక కార్యదర్శులు రుమాండ్ల వెంకటేశం, ముత్యాల సాయిప్రసాద్, కార్యవర్గ సభ్యులు కొండి రాజు, కారంపూడి అరుణ్ కుమార్తో పాటు పద్మశాలి కులబంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మల్గి గ్రామంలో కెమికల్ కంపెనీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా నిరసన

**ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ (ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్) పిలుపు డా. డిగ్గే బాబు**

సంగారెడ్డి జిల్లా, జనవరి 2)సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మల్గి గ్రామం సమీపంలో కెమికల్ కంపెనీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై ప్రభుత్వం రేపు (జనవరి 3, 2026) ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించనున్నట్లు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి కెమికల్ కంపెనీల వల్ల పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, జీవనాధారాలు తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందన్నారు. గాలి, నీరు, మట్టి తీవ్రంగా కాలుష్యం చెంది ప్రజలు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే మల్గి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ కంపెనీ ఏర్పాటుకు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రజల హక్కులు, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని డాక్టర్ డిగ్గే బాబు స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు తమ మద్దతును కోరుతున్న నేపథ్యంలో, సంగారెడ్డి జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ సభ్యులు అందరూ రేపు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ సమావేశానికి హాజరై కెమికల్ కంపెనీకి వ్యతిరేకంగా శాంతియుత నిరసన తెలుపుతూ ప్రజలకు మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు."ప్రజల ఆరోగ్యం, జీవన హక్కులను కాపాడటం మన బాధ్యత. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించకుండా అభివృద్ధి పేరుతో కాలుష్యాన్ని మోపడం అన్యాయం" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల గొంతుకను బలంగా వినిపించాలని ఆయన కోరారు.



# ఇకపై ఒక్కో సినిమాను మాత్రమే చేస్తా-అలియా

-తన జీవితం చాలా సంతోషంగా ఉందన్న టాప్ హీరోయిన్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ ఇప్పుడు తన కెరీర్‌లో మరో కొత్త దశను ఆస్వాదిస్తోంది. వరుసగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో టాప్‌లో కొనసాగుతున్న అలియా... తాజాగా తన పని తీరులో కీలక మార్పులు చేసుకుంటోంది. ఇప్పటివరకు ఒకేసారి రెండు మూడు సినిమాలు చేయడమే అలవాటుగా ఉన్న ఆమె, ఇకపై ఆ పద్ధతికి గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాది అలియా 'ఆల్ఫా', 'లవ్ అండ్ వార్' వంటి భారీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు తల్లిగా తన బాధ్యతలకు పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై అలియా స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అలియా, మాతృత్వం తన జీవితాన్ని ఎలా మార్చిందో ఓపెన్‌గా మాట్లాడింది. "రాహా మా జీవితంలోకి వచ్చిన తర్వాత నా ప్రొఫెషనల్ లైఫ్ పూర్తిగా మారిపోయింది. బిడ్డను చూసుకోవాల్సిన బాధ్యత కారణంగా నా పనిలో సహజంగానే వేగం తగ్గింది. అయినా నేను చాలా సంతృప్తిగా, సంతోషంగా ఉన్నాను" అని అలియా చెప్పింది. ఇంతకుముందు లాగా ఒకేసారి రెండు మూడు సినిమాలకు సైన్ చేయడం ఇక సాధ్యం కాదని స్పష్టం చేసింది. "ఇప్పుడు ఒకే సినిమా చేస్తున్నాను. కానీ ఆ పాత్రకు వంద శాతం న్యాయం చేయాలని కోరుకుంటున్నాను. క్వాలిటీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాను" అని అలియా వెల్లడించింది. తల్లి అయిన తర్వాత యాక్షన్ సన్నివేశాలు చేయడం పెద్ద సవాలేనని కూడా అలియా అంగీకరించింది. ప్రస్తుతం తాను నటిస్తున్న 'ఆల్ఫా' సినిమాలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో పాల్గొంటున్నట్లు చెప్పింది. "బిడ్డ పుట్టిన తర్వాత ఇలాంటి యాక్షన్ సీన్స్ చేయడం నాకు కొత్త అనుభూతిని ఇచ్చింది. నా శరీరం ఎంత శక్తివంతంగా ఉందో నాకు నేనే తెలుసుకున్నాను. నా శరీరంపై గౌరవం మరింత పెరిగింది" అని చెప్పుకొచ్చింది. మొత్తానికి అలియా భట్ ఇప్పుడు కెరీర్, కుటుంబం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకెళుతోంది. తల్లిగా మారిన తర్వాత కూడా తనలోని నటిని మరింత బలంగా తీర్చిదిద్దుకుంటూ, సినిమాల్లో కొత్త ఛాలెంజ్‌లకు సిద్ధమవుతున్న అలియా నిర్ణయం అభిమానుల్లో ప్రశంసలు అందుకుంటోంది

# టైగర్ ష్రాఫ్‌తో జతకట్టనున్న కృతిశెట్టి





అందాల తార కృతి శెట్టి.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. హిందీ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో దర్శకుడు మిలాప్ జవేరి ఓ చిత్రం కోసం చేతులు కలిపినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసిందట చిత్రబృందం. 'ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ దీన్ని భారీ బ్జడెట్‌తో రూపొందించాలని నిర్ణయించుకుంది. జనవరిలో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో టైగర్ సరసన నటించడానికి కృతి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇదే ఆమెకు తొలి హిందీ చిత్రం కావడం విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ'ని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్' విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

# సైలెంట్ అయిన సాయి పల్లవి..



ప్రముఖ హీరోయిన్ సాయి పల్లవి.. నటనతోనే కాదు అందంతో. అద్భుతమైన డాన్స్ పెర్ఫార్మెన్స్ తో అందరి హృదయాలను దోచుకుంది. లేడీ పవర్ స్టార్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న సాయి పల్లవి.. చివరిగా అమరన్, తండేల్ వంటి చిత్రాలతో భారీ బ్లాక్ బస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకున్న ఈమె.. అప్పటినుంచి మరో సినిమాలో నటించలేదు. కానీ హిందీ రామాయణం సినిమాలో సీత పాత్రలో అవకాశం అందుకుంది. హై బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం కావడంతో ఈ సినిమాపై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. అయితే ఈ సినిమా కంటే ముందు ఈమె మేరే రహో అని హిందీ సినిమాలో నటించింది. ఈ సినిమా గత ఏడాది డిసెంబర్లోనే విడుదల కావాల్సి ఉండగా ఈ ఏడాది జూన్ 2026 కి వాయిదా పడింది. నిజానికి తండేల్ తర్వాత తెరపై కనిపించకుండా ప్రేక్షకులను, అభిమానులను నిరాశపరిచిన సాయి పల్లవి ఏడాది ఖచ్చితంగా తెరపై కనిపించి అలరిస్తుంది అని అభిమానులు ఎంతగానో ఎదురు చూశారు. కానీ నిరాశ తప్పలేదు.. డిసెంబర్లో విడుదల కావాల్సిన సినిమా కూడా సడన్గా వాయిదా పడేసరికి సాయి పల్లవి ఎందుకు సైలెంట్ అయింది అనే కామెంట్లు వ్యక్తం అయ్యాయి. అయితే ఇలా సడన్గా ఈ సినిమా విడుదల కాకపోవడానికి కారణం పెద్ద సినిమాల సందడే అనే చెప్పాలి. గత ఏడాది డిసెంబర్లో బాలకృష్ణ అఖండ 2, అవతార్ యాష్ అండ్ ఫైర్, తూ మేరీ మైన్ తేరా మైన్ తేరా తూ మేరీ, ధురంధర్ వంటి చిత్రాల విడుదలే ఈ సినిమా వాయిదాకి కారణమని తెలుస్తోంది వాస్తవానికి రణ్ వీర్ సింగ్ ధురంధర్ సినిమా మేనియా ఇప్పటికీ కొనసాగుతోంది అని చెప్పాలి. 20 రోజుల్లోనే 1000 కోట్ల క్లబ్లో చేరిన ఈ సినిమా.. ఇప్పుడు 1200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి దూసుకుపోతోంది. ఈ సినిమా దెబ్బకు అటు అవతార్ 3, అనన్య పాండే , కార్తీక్ ఆర్యన్ కాంబినేషన్లో వచ్చిన రొమాంటిక్ లవ్ స్టోరీ తూ మేరీ మైన్ తేరా మైన్ తేరా తూ మేరీ చిత్రాలు కూడా డిజాస్టర్ గా నిలిచాయి. ఇలాంటి సమయంలో తమ సినిమా విడుదల చేయడం కరెక్ట్ కాదని భావించిన ఈ చిత్ర నిర్మాత అమీర్ ఖాన్ ఈ సినిమాను వాయిదా వేశారు. అయితే ఈ సినిమా వాయిదా పడిన తర్వాత విడుదల తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. మరొకవైపు మేరే రహో సినిమా అంచనాలను అందుకోలేదేమో అనే ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. ఒకవేళ ఈ సినిమా గనుక నిరాశపరిస్తే ఈ చిత్ర ఫలితం ప్రభావం రామాయణం పై పడుతుందని.. అటు అభిమానులు కూడా భయపడుతున్నారు. అందుకే ఈమె కెరియర్ ఈ సినిమా ఫలితంపై ఆధారపడింది అనే కామెంట్లు కూడా వ్యక్తం అవుతున్నాయి. అయితే దీనిపై సినీ విశ్లేషకులు విభేదిస్తున్నారు. ఎందుకంటే మేరే రహో చిత్రం కేవలం హిందీ చిత్రంగా మాత్రమే చూస్తారు. కానీ రామాయణం సినిమా పాన్ ఇండియా సినిమాగా చిత్రీకరించబోతున్నారు. కాబట్టి ఈ ప్రాంతీయ చిత్రం రామాయణంపై ప్రభావితం చూపించదు అని చెబుతున్నారు. ఏది ఏమైనా పాన్ ఇండియా సినిమా విడుదలకు ముందే సాయి పల్లవి మంచి విజయాన్ని అందుకోవాల్సి ఉంటుంది. మరి ప్రస్తుతం అందరి దృష్టి మేరే రహో సినిమా విడుదలపైనే ఉంది. మరి ఈ సినిమా బ్లాక్ బస్టర్గా నిలుస్తుందా? లేక డిజాస్టర్ గా నిలుస్తుందా? అసలు సాయి పల్లవికి హిందీలో మార్కెట్ ఎలా ఉండబోతోంది విషయం తెలియాల్సి ఉంది 4





# సంయుక్త మీనన్ .. ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.